# యేసు క్రీస్తు దేవుడా లేక మానవుడా?

**Jesus Christ - God or Man?**

దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తి ఒక్కడే, ఆయన క్రీస్తు యేసను నరుడు. **1తిమోతి 2:5.**

## యేసు క్రీస్తు దేవుడా లేక మానవుడా?

**Jesus Christ - God or Man?**

యేసు క్రీస్తును గూర్చి అంచనా వేయుటకు నేటికాలములో అనేకులకు గొప్ప చిక్కులు ఎదురగుచున్నాయి. ఆయనలో అనేకమైన మంచి గుణములు కలవని చెప్పుచున్నదానిని బహు కొద్దమంది మాత్రమే తృణీకరిస్తారు. ఆయన అనుభవపూర్వకమైన కార్యం ప్రతివారిలో ముద్రింపబడినప్పుడు ఎవ్వరు కాదని వాదించలేరు. ఉదాహరణకు పశ్చిమదేశాల్లో ఏ వ్యాపార వ్యవహారాల్లోనైన చెప్పాలంటే దాదాపు ఏ సమాజముకూడ యేసు క్రీస్తు చారిత్రాత్మకమైన సంవత్సరాలను, తేదీని ప్రస్తావించనిదే ఏదియు వ్రాయరు. ఇది చారిత్రాత్మకమైన సత్యము, అనగా యేసు క్రీస్తుయొక్క జీవితము వెనుక ఏదో గొప్ప సత్యము వుండాలి, అది ఎన్నడు కాదనడానికి వీలులేనిది, ఈ సత్యాన్ని నిజమని అనేకులము సాక్ష్యం చెప్పున్నప్పటికిని, వ్యక్తిగత అనుభవము కలిగితేనే గాని నమ్మజాలమని చెప్తున్నారు. మరియు యేసు స్థాపించిన “క్రైస్తవత్వము”, కూడా ఆయనకు తమ జీవితాలలో ఎట్టి స్థానాలను ఇచ్చారో దానిని ‘ఎలాగు’ ‘ఎట్లు’ అని కూడ గ్రహించుట మరియొక సంగతియైయుంది. తరుచుగా ప్రసంగాల్లో వింటున్న సంగతులను అనగా “ఆయన యందు విశ్వాసముంచుట, ఆయనను నీ రక్షకునిగా అంగీకరించుట” అను మాటల అర్థాన్ని అనేకులు అనుసరించలేకపోతున్నారు. అయితే పై అంశములోని సత్యాన్ని ఇప్పుడు ఉన్నది ఉన్నట్లు నేర్చుకొని నిజమైన తృప్తి పొందెదమా?

ప్రపంచ చరిత్రలో యేసు క్రీస్తుని గూర్చిన ప్రాబల్యము (పలుకుబడి) ఏ మాత్రము తక్కువది కాదని చరిత్రకారులు వివరిస్తున్నారు. అప్పటిలో అది సామాన్య క్రైస్తవత్వము నుండి మొదలై ప్రఖ్యాతిగాంచిన నేటి రోమా సామ్రాజ్యము వరకు వ్యాపించింది. చరిత్రయందు యేసు చేసిన అనేక కార్యములు ముద్రింపబడి, నేటి నాస్తికులకు, భగవంతుని గూర్చి అనుమానాస్పదులకు ఈ వ్యక్తిత్వము మాదిరిగా ఎప్పుడు జీవిస్తూనే వుంది. హెచ్.జి. వెల్స్ అనే చరిత్రాకారుడు యేసునుగూర్చి వ్రాయడానికి బలవంతముగా – “ఈ మనుష్యుడు క్రొత్తగా కల్పించిన వాడు కాడు” అని అన్నాడు మరియు క్రైస్తత్వము దాని క్రమపద్ధతులన్నియు తరతరాలుగా వస్తున్నవే అనియు, అవి రోమా సామ్రాజ్యపు కేంద్రమునుండి పుష్పించి ప్రపంచమంతా వ్యాపించినవని చరిత్ర భద్రపరచిన సత్యాన్ని



వేదాంతులనేకులు ప్రత్యేకముగా తీర్మానించి చెప్పారు. నేటి క్రైస్తవ సంఘాలు మరియు ఆర్థొడాక్స్ క్రైస్తవులందరు పరలోకమందున్న వ్యక్తిగతమైన నిజదేవుడే మానవునివలె మనకు కనుపరచుకున్నాడని, ఆయనే యేసు క్రీస్తు అని చెప్పుదురు.

## యేసు – నిజమైన యజమానుడు

**Jesus, the True Master**

యేసు క్రీస్తు నిజముగా దేవుడా? అయితే సత్యము ఎక్కడ దాగుంది? ఈ విషయాలను మిమ్ములను అడుగుతున్నాను. చరిత్రకారులు ఆయనను సామాన్యమైన మనుష్యుడనియు, అయితే అతడు ప్రజలలో పేరు పొందిన వ్యక్తి అని ఇప్పటికిని అంటున్నది నిజమా? లేక మనం గ్రహించుటకుగాను ఆయనలో ప్రత్యేకమైన ప్రాముఖ్యత వుందా?

మనలో అనేకులు, అనగా స్త్రీ, పురుషులలో అన్ని జాతులవారు కూడా నమ్మకమైన బలమైన “యాజమాన్యపు శక్తి” అవసరమని కోరుచు గతమువలె గొప్ప నాయకత్వాన్ని అవసరమంటారు. అయితే ఈ నాయకత్వము తరచుగా అయోగ్యతతో కూడినదైక్రమేపి ఆ అధికారము క్రూరత్వముగా మారుతుంది. పూర్వములో “యోధులను” ఎన్నుకొనుట (Hero Worship) అనగా తమ్మును నడిపించుటకు మనుష్యుని వ్యక్తిత్వాన్ని చూసుకొనుటద్వారా నాయకుడుగా ఎంచేవారు. రాను రాను క్రూరులు, నియంతులు పరిపాలన సాగించి తమ పాత్ర పోషించుటలో ప్రజలమధ్యను చరిత్రలోను మాయని మచ్చగా మిగిలిపోయారు.

అయితే బైబిలును చదువునప్పుడు ప్రభువైన యేసు క్రీస్తు ఒక్కడు మాత్రమే పరలోక దేవునిద్వారా నిర్ణయించబడి, విశ్వవ్యాప్తముగా యాజమాన్యత్వాన్ని పొందినను బలమైన వాడుగా తన పాత్రను పోషించెను. ఈ సత్యానికి ఎట్టి విధమైన విరుద్ధ అభిప్రాయము లేదని క్రొత్త నిబంధనలోని అనేక భాగములు ఆయననుగూర్చి ఈలాగు తెలియజేయుచున్నవి.

“ఈ నామముననే రక్షణ మనము పొందవలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము” అపొ.కా. 4:12.

“ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి ఒక దినమును నిర్ణయించియున్నాడు. వ్య

తులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్మటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు" (అపొ.కా. 17:31).

"ఇదియుగాక దేవుడు సజీవులకును మృతులకును న్యాయాధిపతినిగా నియమించిన వాడు ఈయనే" (అపొ.కా. 10:42).

ఈ విధముగా యేసును ఉన్నతమైన వానిగా దేవుడు లోకానికి అనుగ్రహించినట్లు బైబిలు చెప్పుచున్నది. మరియు ఈ విషయముపై బైబిలు తనంతట తాను స్వంత బుజువులనిస్తూ సత్యానికి సర్వత్రా మూలమైయున్నది. అయితే నిజముగా యేసు క్రీస్తునుగూర్చి నిజమైన సత్యాన్ని తెలిసికోవాలియని నీకున్నదా? ఆయన ఏమైయున్నాడో, మనపట్ల ఆయన ఎట్టి అభిప్రాయాన్ని కలిగియున్నాడో తెలిసికొన ప్రయత్నించుచున్నారా? బైబిలు వైపుకు తిరిగి చూద్దాము. యేసు తాను స్వయముగా పరలోకమందున్న దేవునికి ప్రార్థించినప్పుడు ఈలాగు అన్నాడు,"అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము అని ప్రార్థించెను"( యోహాను 17:3).

## త్రిత్వము – బైబిలునందు బోధింపబడలేదు

**"The Trinity" (Not taught in the Bible)**

ఇంతవరకు మనము చదివినపై భాగములోని బైబిలు వచనాలన్నియు ప్రభువైన యేసు క్రీస్తుయొక్క ఉన్నతమైన హోదాను ప్రతిబింబించుచున్నది. దానిని మొదటినుండి కూడ ఆచార క్రైస్తవత్వము వేరుగా మార్పుజేసి, అది దేవుడే అనగా సృష్టి యావత్తుకు మూలమైనవాడు తనకుతాను మానవ ఆకారముని మనుష్యునిగా జీవించెనని యేసునుగూర్చి అభిప్రాయపడుతున్నారు. ఈ అభిప్రాయం ప్రకారము యేసు క్రీస్తు దేవుడు మరియు మానవుడు, రెండు కూడ "త్రిత్వ" సంఘాలయొక్క సిద్ధాంతాన్నిబట్టి యేసునుగూర్చి అట్టి అభిప్రాయము పాతుకుపోయాయనుటలో ఆశ్చర్యమేమి లేదు. నేటి అధునాతన సంఘాలలో కూడా ఈ సిద్ధాంతాన్నే పదిలపరుస్తున్నారు, వేదాంతులు ఉపయోగిస్తున్నారు. అయితే వారిని సంబోధిస్తూ క్రొత్త నిబంధనలో ఎక్కడైన ఈ త్రిత్వసిద్ధాంతము కలదా? అను ప్రశ్నను అడుగుతున్నాము.

చరిత్రను అన్ని విధములుగా విడదీసి చూచినను, పై విషయము ఏ



విధముగానైనను మనస్సును తట్టుట లేదు. అపొస్తలుల కాలము తదుపరి ఈ త్రిత్వసిద్ధాంతము క్రమేపి పెరిగింది. ఆరంభకాలపు "సంఘము" (Church) లో యేసు క్రీస్తు యొక్క స్వాభావిక సహజత్వాని గూర్చి ఖచ్చితమైన అభిప్రాయాలు అనేకములువెలువడినవి. అవి ఇతరులవలె తాను కూడా అన్ని విధముల జన్మించి నామమాత్రానికి మానవ మాత్రునిగా కనబడినను, తన భూసంబంధమైన జీవితములోను, సిలువపై మరణమగుటలోను, ఆయన మానవ సహజత్వాన్ని ఏ కొంచెమైనను లేనివాడై కేవలం సాదృశ్యరూపముగా మన మధ్య కనబడి నెరవేర్చెనని క్రైస్తవ సంఘాలన్నింటి నమ్మికలు. ఇవి ఆనాటి క్రైస్తవపండితులు విగ్రహారాధికుల యోచనలతో ఏకీభవించి దారితప్పించిన ప్రాచీన నీచమైన ఊహలై, ఆనాటి యేసు మరియు అపొస్తలులు ప్రేరేపణతో చేసిన బోధలకు ఇవి వ్యతిరేకమైనవే. ఆనాడు యేసు క్రీస్తు కూడ ఇట్టి వారిని గూర్చి ఎంతో బాధనొందాడు.

"త్రిత్వము" అనునది బైబిలునందెచ్చటను చెప్పియుండలేదు లేక "నిత్యత్వము" (మానవుడు అక్షయుడు అను సిద్ధాంతము) గూర్చిన అభిప్రాయము మత సంభంధమైన క్రైస్తవ లోకానికి ఎక్కడను దేవుడు బైబిలునందు ఇచ్చియుండలేదు. త్రిత్వము కనుగొనడానికి బలపరచే పట్టుదలగల మద్దతుదారులనేకులు లేఖనముయొక్క సహజత్వాన్ని మార్పుజేస్తున్నారు. గత శతాబ్దములో ప్రముఖ ఇంగ్లీషు రోమన్ కాథలికుడైన కార్డినల్ న్యూమాన అనునతడు "అవతారము" (Incarnation) అను అంశముపై త్రిత్వసిద్ధాంతాన్నిగూర్చి ఇలా వ్రాసెను:

"సిద్ధాంతాలనుగూర్చిన ప్రశ్నలనుగూర్చి లేఖనము ఎప్పుడు నేర్పించలేదు. మన మతము బోధిస్తున్నట్లుగా నిజానికి పవిత్ర గ్రంథమందెచ్చటను పొందుపరచలేదు... మొట్టమొదటినుండి నిబంధన ప్రకారము నిజానికి సంఘము బోధించుచున్న సత్యానికి, లేఖనము నిర్దోషత్వముగా చూపించుచున్న బోధలకును ఏదో విధముగా సరిపోల్చిచూడాలి."
(Arians of the Fourth Century (cited in the Doctrine of the Trinity, by P.E. White)

కాబట్టి అపొస్తలుడైన పౌలు వ్రాసినదానికి వ్యతిరేకముగా కార్డినల్ మన మతము అని చెప్పినది కేవలము వ్యత్యాసముతో కూడినదే, అయితే లేఖనములు మాత్రము "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును

తప్పుదిద్దుటకును నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2తిమోతి 3:16).

నిజముగా రోమన్ సంఘాలు గానీ, వారి దగ్గరనుండి అవలంభించిన ప్రొటస్టంటు సంఘాల "మతపరమైన" యోచనలు గానీ పవిత్ర పరిణామాలు బోధించుట లేదు. బైబిలు ఎప్పుడు "ఒకే ప్రభువు, ఒకే విశ్వాసము, ఒకే బాప్తిస్మము. అందరికి ఒకే తండ్రియైన దేవుడు..." అని బోధిస్తుంది. ఎఫెస్సీ 4:5,6.

ఇప్పుడు ఆచారయుక్తమైన అధునాతన సంఘాలవేదాంతాలనుండి మరలి బైబిలు నందు చెబుతున్న ఒకే సత్యదేవున్ని, ఒకే యేసు క్రీస్తును గూర్చిన జ్ఞానానికి మిమ్మును త్రిప్పచున్నాము. ఆయా మతసంబంధమైన నమ్మికలను వాటితీరునుగూర్చి కాదు గాని బైబిలు బోధించుచున్న అధికారయుతమైనదాన్ని జ్ఞానహృదయముతో గ్రహించువారికి యేసు క్రీస్తునుగూర్చి తెలిసికొనుటకు సహాయపడుతున్నాము. యేసు క్రీస్తు దేవుని మూలమని బైబిలు ఎచ్చటను చూపించుటలేదు. (కొందరు "కుమారుడైన దేవుడని" త్రిత్వమునకు అనువదిస్తున్నారు. ఇట్టి విషయము బైబిలునందు కానరాదు). కానీ ఈయన దేవుని అద్వితీయకుమారుడై కన్య మరియ గర్భమందు తగిన కాలమందు జన్మించి, భూమిపట్లను మానవాళియెడలను దేవునికి గల ఏర్పాటును ఉద్దేశ్యానికిని ప్రధానమైన సంబంధము కలిగియుండెను.

## తండ్రితో - "ఏకమైనవాడు"

**'One with' the Father**

అయితే విశ్వముయొక్క సృష్టి స్థితికి ఆధారమైన పరలోకమందున్న గొప్ప దేవునికిని యేసు క్రీస్తుకును మధ్యగల సంబంధమేమైయుంది? యేసు క్రీస్తు దేవునితో సమానత్వమును, సమాన ఆధిపత్యము గలిగి, త్రిత్వములో "రెండవ వ్యక్తిగా" నున్నాడని వాదిస్తున్న మతాచారమైన సంఘానికి వ్యతిరేకముగా "నా తండ్రి నాకంటే గొప్పవాడు" యోహాను 14:28 అని యేసు ఒక్కాణించాడు. తన తండ్రి మీదనున్న తన విశ్వాస స్వాతంత్ర్యాలనుగూర్చి సువార్తలలో అనేకచోట్ల విశదీకరించబడింది. ఉదాహరణకు యోహాను సువార్త 17వ అధ్యాయములో తన ప్రార్థనలో (తనకు సంభవింపనైయున్న



శ్రమలనుగూర్చి) "తండ్రీ, నీ చిత్తమైతే యీ పాత్రను నా యొద్దనుంచి తొలగింపుము, అయినను సిలువ కొరకే నన్ను ఇచ్చుటకు పంపితివనెను". ఈ వచనాలను చూచునప్పుడు, తండ్రియొక్క స్వాతంత్ర్యమే (ఉద్దేశ్యమే) కుమారునికి కలిగియుండును. అందుచేత తాను తండ్రి చిత్తానికి మాత్రమే లోబడుచున్నాడు. అందుకొరకే ఈయన ఒక్కడు మాత్రమే తండ్రి సేవకు నమ్మకమైనవాడై "ఒక్కడే" తండ్రితోనున్నాడు. ఆ విధముగా యేసుయొక్క గుణమునుగూర్చి లేఖనమంతయు వాస్తవముగా చెబుతుంది.

"అయితే నా తండ్రి నా కంటే గొప్పవాడు అని చెప్పిన యేసు వివరణనుగూర్చి మరికొందరు - "నేను నా తండ్రి ఏకమైయున్నాము". యోహాను 10:30 అని యేసు చెప్పినది ఏమిటి అని ప్రశ్నింతురు. ఇచ్చట "ఏకత్వము" అనుపదము ఒకేవిధమైన మనస్సు ఆలోచన, ఉద్దేశ్యమును (స్వభావము) గూర్చి యేసు మాట్లాడుచున్నాడు. ఇట్టి స్వభావములో ప్రభువైన యేసు క్రీస్తు మాత్రమే కాదు, తన్ను అనుసరిస్తున్న విశ్వాసులందరు తండ్రితో ఏకమైయున్నారని మరియొకచోట చెప్పచున్నాడు. తన పరిచర్య అంతటిలో "ఏకత్వము" కలిగి ఆనందించెను. అదే ఆనందాన్ని రాబోవు యుగములో అనుచరులందరు పొందునట్లు యేసు ఇట్లు ప్రార్థించాడు:

"తండ్రీ నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమైయుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను" యోహాను 17:20,21.

పై వాక్యభాగాన్ని చూచినప్పుడు ఏకత్వము ఎప్పుడు సర్వసమాన వ్యక్తిత్వము కానేకాదని తక్షణమే గుర్తించగలము.

యేసు క్రీస్తు "నిజమైన నరుడు" (True Man) అని లేఖనములు స్పష్టముగా బోధిస్తున్నాయి. మనము ఇంతవరకు చూచిన లేఖనాల పరిశీలనలో ఆయన మనుష్యునివంటి వైఖరి కలిగియుండెను అని చూచితిమి. అతనిని గూర్చి "యేసు క్రీస్తు అను నరుడు" అని 1తిమోతి 2:5లో సంబోధించబడెను. మరియు "అన్ని విషయములలో తన సహోదరులవంటి వాడు కావలసివచ్చెను. తాను శోధింపబడి శ్రమపొందెను గనుక, శోధింపబడువానికి సహాయము చేయగలవాడైయున్నాడు" (హెబ్రీ. 2:17,18). అని

చెప్పెను. యేసు నిజముగా శ్రమలను శోధనలను అనుభవపూర్వకముగా పొందిన వాడైయుండుట తన మానవత్వానికి ఎంతో సాక్ష్యముగానున్నది. తాను నలుబది దినములు అరణ్యమందు శోధింపబడినప్పుడు అది దేవుని స్వభావమా? లేక సామాన్య మానవునివంటి నిర్బంధము లేని శోధనా?

## మానవ విధినిర్ణయములో యేసుకుగల సంబంధము
**Jesus in Relation to Human Destiny**

యేసు క్రీస్తు అసలు అంతస్తు(Status)ను గ్రహించేముందుగా భూమియెడల మానవాళియెడల దేవుని సంపూర్ణమైన ఉద్దేశ్యము ఏమైయుందో తెలిసికొనుట అవసరము. సమస్తాన్ని సృష్టించుటలో గల అసలు ఉద్దేశ్యమేమిటో బైబిలునందంతటను ప్రకటించబడినది. ఆదికాండములో మొదటి అధ్యాయమందలి గంభీరమైన క్రమముల మొత్తములో ఎటువంటి విబేధములు లేవు, ఎందుకనగా మహోన్నతుని చర్యలనుగూర్చి తదుపరి లేఖనములలో దృఢపరచబడెను.

"ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు, ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా ఉండునట్లు ఆయన దాని సృజింపలేదు, నివాసస్థలమగునట్లు దాని సృజించెను" (యెషయా 45:18).

దేవుడు భూమిని సృజించినట్లు ఆదికాండమందు తెలియజేసినది కేవలము అది ఏదో ఒక విధమైన మానవాళికి కాదు. అతడు దానిని నమూనా ప్రకారముగా సృజించెను. ఆ నమూనా ఏదనగా – "మన పోలిక చొప్పున నరులను చేయుదము" (ఆది.కా. 1:26) అని ఆజ్ఞాపించెను, ప్రవచన పూర్వకమైన ఆజ్ఞలో దూతలను పోలినట్లు మొదట్లోనే వివరించబడింది. తమ సృష్టికర్తవలె అనగా భౌతికసంబంధమైన విషయాల్లో దేవునివలె జీవించి ఆయనను సంతోషపరచాలి అని అది సూచిస్తుంది. అటు పిమ్మట అబ్రాహాముపై దేవునికిగల అభిమానాన్నిబట్టి తన సంతతిలోని హెబ్రీ జాతిని తన సంకల్పముకొరకు ఎన్నుకొన్నట్లు ప్రేరణతో కూడిన బైబిలు గ్రంథము చెప్తుంది. ఈ సంతానము అభివృద్ధి చెంది ఒక రాజ్యమైంది. క్రమేపి ఆ రాజ్యమే భూమిమీద దేవుని రాజ్యమనబడెను. తదుపరి దాని మానవ పరిపాలకుల దుర్మార్గతనుబట్టి, విగ్రహారాధననుబట్టి ఆ రాజ్యము



పడద్రోయబడెను. అయితే దేవుని రాజ్యాన్ని గూర్చిన సువార్తకు తిరిగి యేసు క్రీస్తు మూలమై ఆయన ద్వారానే తిరిగి భవిష్యత్తులో స్థాపింపబడి ఏలుటకు పరమునుండి తిరిగివచ్చును.

ఇదంతయు దేవుడు బయలుపరచిన సంకల్పముయొక్క సంగ్రహ చిత్రీకరణమై గ్రహించునట్లు ప్రభువైన యేసుక్రీస్తుయొక్క అసలు విలువ ఎంతో (వెల ఎంతో) దానిని మనస్సులో లెక్క వేసుకొనుట ప్రధానము. కాబట్టి చివరిగా యేసు క్రీస్తును "దైవ ప్రతిరూపముగానున్న నరుడు" (A man in divine Image) అని ప్రయోగాత్మకమైన మనసాక్షి కలిగిన వారమై చెప్పుచున్నాము.

## మధ్యవర్తి అవసరత
**The need for a Mediator**

ప్రేరణద్వారా సువార్తలోని చివరి పుస్తకమందు "ఆదియందు వాక్యముండెను". యోహాను 1:1 అని భద్రపరచబడిన వ్రాతలలో దేవుని ఉద్దేశ్యాన్ని సారాంశాన్ని ఆశ్చర్యకరమైన సత్యముగా ఎదుటనుంచబడినది. వాక్యము లేక మాట, అను పదానికి ప్రత్యేకత యుంది. గ్రీకు భాషలో దీనిని లోగోస్ (Logos) అని చెప్పబడింది – అనగా అభిప్రాయము, కార్యనిశ్చయము, తెలియజేసిన ఒక పన్నాగము, పద్ధతి, అను అర్థాల్ని యిస్తుంది. మహోన్నతుడు చపలచిత్తుడు కాక ఆదినుండి తన మార్గములన్నిటిలోను ప్రత్యేకమైన ఆలోచన కలిగి దానిని నియమిస్తున్నాడు.

"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను". ఆది.కా. 1:1 అను పదమును బైబిలులోని మొదటి వచనమని ప్రతి ఒక్కరు తక్షణమే గుర్తెరుగుదురు. ఇది దేవుని "వాక్కు" లేక లోగోస్ (సర్వమంతటా వ్యాపించిన దేవుని మాట) అదియు అది పకృతి జడపదార్థముల సృష్టికి ముందుగానేవున్నట్లు గ్రహించగలము. ఈ సంగతినిబట్టి మానవుడు పాపముచేత కొట్టబడిన స్వభావము కలవాడైనందున దేవుడే మానవాళియెడల ప్రత్యేకమైన ఉద్దేశ్యాన్ని కలిగియున్నాడు. ఆదినుండి దేవుడు ఈ విషయాన్నిగూర్చి ఎరిగినవాడై మానవాళి రక్షణకొరకై తనకుమారునిగా ఒక వ్యక్తిత్వాన్ని అనుగ్రహించెను.

ఆ విధముగా భూమియెడల దేవునికి గల కార్యములో క్రీస్తు కేంద్రమైయున్నాడు. ఈ "వాక్కే" శరీరధారియై, యేసు క్రీస్తు ఆ నరునిగా (లోగోస్, దైవచిత్తము కొరకు)

నిజముగా పంపబడెనని లేఖనములు చెప్పుతున్నాయి.

"ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను (తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి)". యోహాను 1:14.

యేసు శరీరధారియాయెనను సత్యము దేవుని కార్యసిద్ధికి మూలాధారము. మొదటిగా స్త్రీ, పురుషులు సువార్తను గూర్చిన జ్ఞానాన్ని తమకొరకు సంపాదించుకొనుటకు దేవుని ఆరాధించి ప్రార్థించి సమీపించవలెను. అయితే ప్రస్తుత క్షయమగు పరిస్థితియందున్న మానవుడు ఆయనను ప్రత్యక్ష్యముగా సమీపించుటకు అయోగ్యుడు. అందుకే "నీ కనుదృష్టి దుష్టత్వము చూడలేనంత నిష్కళంకమైనది" హబక్కూకు 1:13. మరియు ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నాడు. సమీపింపరాని తేజస్సుతో ఆయన మాత్రమే నివసించుచు అమరత్వము గలవాడైయున్నాడు. "మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు. ఎవడును చూడనేరడు". 1తిమోతి 6:15,16 అని చెప్పబడింది.

కాబట్టి పై పరిస్థితినిబట్టి దేవుని సమీపించుటకు ఆయన నిర్ణయించిన రీతిగా ధ్యానించాలి. అందుచేత యేసుయొక్క మానవ స్వభావము ప్రాముఖ్యమైంది అని ఇచ్చట భావము. అపొస్తలుడైన పౌలు యేసు క్రీస్తును గూర్చి, "క్రీస్తు యేసు అను నరుడు" అనియు మరియు "దేవునికి మానవునికి మధ్యవర్తి ఒక్కడే" అనియు వివరించుట ప్రత్యేక భావము "దేవుడొక్కడే, దేవునికి నరునికి మధ్యవర్తి ఒక్కడే; ఆయన క్రీస్తు యేసు అను నరుడు" 1తిమోతి 2:5.

మనుష్యుల పక్ష్యముగా దేవునియెదుట మధ్యవర్తిగా వ్యవహరించువాడు మనుష్యుడై యుండాలి. నీతిమంతుడైన దేవునియెదుట వారి అక్రమములను క్షమింపవేడుకొనుటకొరకు నిలబడువాడు మనుష్యుని పూర్తి బలహీనతలన్నింటిని పూర్తిగా గ్రహించిన వాడైయుండాలి. అటువంటి వాడు మానవ సమానుడైవుండి అన్ని విషయాల్లో వ్యక్తిగత అనుభవము పొందినవాడై వీటన్నింటిని సేకరించాలి. మరియు యేసును ప్రధాన యాజకునిగా పౌలు పిలుస్తున్నాడు.

"మన ప్రధాన యాజకుడు మనవలె, సహభావము లేనివాడు కాడు, గనుక అట్టి



వాని విజ్ఞాపనముద్వారా మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృపపొందునట్లు ధైర్యముగా కృపాసనము నొద్దకు చేరుదుము" హెబ్రీ 4:15,16. ఈ ప్రధాన యాజకుడే – "తాను కూడ బలహీనత చేత ఆవరింపబడియున్నందున అతడు ఏమియు తెలియని వారియెడలను త్రోవ తప్పినవారి యెడలను తాలిమి (దయ) చూపగలవాడైయున్నాడు". హెబ్రీ 5:2.

ఈయన మాత్రమే స్త్రీ యందు జన్మించి మనుష్యుని శోధనలను సహజముగా పొందనిష్టపడినవాడై మనుష్యునిద్వారా గుర్తింపజేసుకొనెను.

అదే సమయమందు అతడు తన బలహీనతలద్వారా కేవలము మనుష్యుడుగా గుర్తింపబడి మనుష్యునికి దేవుని సంకల్పముయొక్క నిజస్వభావాన్ని గుర్తింపజేయుటకు తానుకూడ మనుష్యుల బలహీనతలను కలిగినవాడై మానవ సమానుడుగా గుర్తింపబడినాడు. ఆ సంకల్పానికి క్రీస్తు కేంద్రమని తాకి చూచినంత స్పష్టముగా వివరించబడుచున్నది. ఏలయనగా "ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై" (కొలొస్సీ. 1:15). దేవుని మహిమయొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతమునై యుండెను. (హెబ్రీ 1:15). మరియు ఆయన శరీర ధారియైయున్న దినములలో – "నన్ను చూచినవాడు నా తండ్రిని చూచియున్నాడు" (యోహాను 14:9) అని చెప్పెను. అపొస్తలుడైన పౌలునకు కూడా దేవుడు శరీరుడుగా ప్రత్యక్షమాయెను, ఆత్మ విషయమున నీతిపరుడని – "దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో (God was in Christ) సమాధానపరచుకొనుచు..." (2కొరింథీ 5:19) అని భావము.

## కన్యకయందు జన్మించుట – ప్రావుఖ్యమైన సూత్రము

**Born of a virgin - An important principle**

ప్రభువైన యేసు క్రీస్తుతో నిజమైన సహవాసముచేయుట ఆయనద్వారా ఉన్న పాటున దేవుని కలిగియుండుటయే. అది ఆయన నీతిద్వారా ఒకని పాపములను కప్పుచున్నవి అను నమ్మిక కలిగించుచున్నవి. అయితే నిత్య రక్షణయే వీటి లాభమైయుంది. అది ఆయన రాకడయందు మహిమలో నిండిన పునరుత్థానముద్వారా యివ్వనైయున్నాడు.

చివరిగా యేసు క్రీస్తును కల్వరి సిలువ మీద బలి అర్పించుటద్వారా దేవుడు

చేయబోవు ఉద్దేశ్యమేమైయుందో గుర్తించగలము. ఈయన ఒక్కడే పాప శరీరము కలిగియుండినను శోధనలన్నింటిని పూర్తిగా జయించి లోక పాపములను తీసివేయుటకు సంపూర్ణమైన బలియాయెను. ఏ మానవుడు ఉద్దేశ్యపూర్వకముగా దీనిని చేయలేడు. దానినిగూర్చి కీర్తనల గ్రంథకర్త ఈలాగు వ్రాసెను: "ఎవడును ఏ విధము చేతనైనను తన సహోదరుని విమోచింపలేడు. వాడు కుళ్ళు చూడక నిత్యము బ్రతుకునట్లు వాని నిమిత్తము దేవుని సన్నిధిని ప్రాయశ్చిత్తము చేయగలవాడు ఎవడును లేడు" (కీర్తన 49:7-9).

అయితే యేసు క్రీస్తుయందు వ్యక్తిగతమైన అతిక్రమము లేకుండెను, అయినప్పటికిని అతడు మనవంటి సహజత్వము కలిగియున్నందున చావునకు లోనాయెను. ఆ విధముగా పాప మరణముల శక్తి అతని శరీరాన్ని మరణమునకు లోనుచేసెను. "అయితే తాను మరణానికి అప్పగించుకొనగా దేవుడు కుళ్ళు పట్టకుండ సమాధినుండి లేపి..." (అపో.కా. 24:3) నిత్యజీవమిచ్చెను. మరణము మీద ఇట్టి జయముపొందిన క్రీస్తు సహవాసము చేయువారికి కూడ అదే జయము పొందునట్లు దేవుడు ఆయనకు అధికారమిచ్చెను. కాబట్టి మనస్థితి ఎట్లుందో గుర్తుంచుకొనుటకు ఇది ప్రాముఖ్యమైన సూత్రము. సువార్తద్వారా నిత్యజీవ భాగ్యాన్ని వెలుగులోనికి తెచ్చెను. (1తిమోతి 1:10). అతడు సువార్తద్వారానే దీవెనలు కలిగెనని గ్రహించగలుగుట చాలా ప్రాముఖ్యము. అంటే, క్రీస్తు పాప మరణములను జయించినందున, తద్వారా కలుగబోవు భాగ్యమును పొందుటకు యేసు క్రీస్తును గూర్చియు, దేవుని రాజ్యము గూర్చియు పవిత్రలేఖనము బోధించుచున్నట్లు గ్రహించి, నమ్మి విశ్వసించి యెరిగియుండుటయే.

ఎవడును చేయలేని కార్యాన్ని విజయవంతముగా యేసు క్రీస్తు అను ఈయన ఎట్లు సంపూర్తి చేయగల్గెను?

యేసు మానవుడుగా జన్మించినను, ఆయన కేవలము వట్టి మానవుడు అని వివరించుట తగనిది. అతని అంతస్తులో (విలువ) ప్రత్యేక లక్షణము కలిగియున్నాడు. అది మిక్కిలి "శ్రేష్టమైన" మంచి గుణాన్ని అతిసామాన్యముగా అంగీకరించెను. కన్య మరియ యందు యేసు జన్మించిన అంశము దీనిని తీసుకొనివచ్చింది.

ఆయా అద్భుతాలను అంగీకరించి యిష్టపడినను, నేటి దినాల్లో అనేకులు



కన్యకయందు జన్మించుటయను సిద్ధాంతాన్ని కొన్ని కారణాలనుబట్టి సమ్మతించరు. అయితే ఈ సత్యము లేఖన సిద్ధాంతానికి సంపూర్ణ ప్రాముఖ్యత వహిస్తుంది. ఇది లేకుండా యేసు క్రీస్తు అంతస్తుగానీ, మానవ రక్షణకొరకు తాను వహించిన పాత్రగానీ ఏ విధముగానైనను అర్థముకాదు. పవిత్రలేఖనము దీనినిగూర్చి స్పష్టముగా ఈలాగు బోధిస్తుంది:

"దూత – మరియా భయపడకుము, దేవుని వలన నీవు కృపపొందితివి ఇదిగో నీవు గర్భముధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ... అందుకు మరియ – నేను పురుషుని యెరుగని దాననే, యిదేలాగు జరుగునని దూతతో అనగా, దూత – పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును" (లూకా 1:30-35).

"యేసు క్రీస్తు జనన విధమెట్లనగా, ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను. ...ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు యోసేపుకు ప్రత్యక్షమై దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది. ఆమెయొక కుమారుని కనును. తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును. గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయునకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు అని (ప్రభువు) తన ప్రవక్తలద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము." (మత్తయి 1:18-23).

ఇప్పుడు ఈ బోధలలోని దాగియున్న అర్థాన్ని గమనిద్దాము. కన్యక గర్భమందు జన్మించుటనుగూర్చి అంగీకరించుటకు అది పరలోకమందున్న దేవుడు తన చిత్తానుసారముగా మధ్యవర్తిత్వాన్ని కలిగించుకొంటున్నాడు. ఆ విధముగా జన్మింపజేయు కాలము ప్రాముఖ్యమాయెను. దేవుడు విశ్వాన్ని, భూమిని, మానవాళికి సృజించాడు అని మనము అంగీకరిస్తే, ఇవన్నియు ఖచ్చితమైన కాలక్రమముగా (Timetable) చేయబడినవని కూడ అంగీకరించాలి. యేసు క్రీస్తు పుట్టుక సమయాన్నిగూర్చి ఈలాగు మనకు

చెప్పబడింది.

"కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు పుట్టి ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను". గలతీ 4:41. పై వచనాన్ని బట్టి యేసునకు దేవుడు తండ్రియైనప్పటికిని (Paternity) అందరివలెనే మానవ సంబంధమైన తల్లిని కలిగియున్నాడు. ఆ విధముగా మానవులపట్లగల దేవుని సంకల్పాన్ని యేసుద్వారా నెరవేర్చుటకు గాను, అనగా నశించిపోవుచున్న లోకానికి నూతన జీవితపు నిరీక్షణను కలిగించుటకు సిలువపై తన శరీరాన్ని అర్పించుకొనుటకే స్త్రీయందు శరీరము ధరించెను.

ఆయన ఇట్లనెను:- "జీవాహారము నేనే ... మరియు నేనిచ్చు ఆహారము లోకమునకు జీవముకొరకైన నా శరీరమే". యోహాను 6:51. జీవాన్ని యిచ్చుటకుగాను పాపముచేత కొట్టబడిన నరశరీరాన్ని యేసు కలిగియుండాలి, అయినప్పటికిని తాను వ్యక్తిగతముగా అతిక్రమములకు దూరముగా నుండుటచేత మానవులకు తనద్వారా రక్షణ కలిగించుటకు దేవుడాయనను మరణమునుండి లేపెను. ఈ షరతులు సాధ్యమగుటకుగాను దేవుడు తన శక్తిద్వారా కన్యగర్భమందు యేసును జన్మింపజేసెను.

యేసు ఆ విధముగా ఇతరులవలె పాపముచే కొట్టబడిన శరీరముగలవాడై తన తోటివారితో శరీర విషయములో అనగా మానసికతయందు, నీతియందు సమానుడగుట కొరకే తన జన్మము ప్రాముఖ్యమైన స్థానముగలది.

పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో చూపించిన దానినిగూర్చి గమనించెదము.

"కాబట్టి ఆయన అన్ని విషయములలో తన సహోదరులవంటివాడు కావలసివచ్చెను" హెబ్రీ 2:17. అదే రచయిత ప్రేరేపణద్వారా - "పరిశుద్ధ పరచువానికిని పరిశుద్ధ పరచబడువారికిని అందరికి ఒక్కటే మూలము. ఈ హేతువుచేతను వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడడని చెప్పుచున్నాడు". హెబ్రీ 2:11.

అయితే ఆయన తన పరలోక పితృత్వముద్వారా ఎక్కువ బలముగా నిలచినవాడై తండ్రి పక్షముగా నిలిచి మనందరము కలిగియున్న పాప స్వభావాన్ని ఆయన జయించెను. దేవుని నిర్ణీత నియమానికి ఏ స్త్రీ ఏ పురుషుడును ఏ కాలములోను తప్పిపోకుండ వుండలేదు. అయితే యేసు ఎన్నడు పాపముచేయలేదు. ఇది వేదాంతము కాదు, ఇది పరిశోధింపబడింది.



(దేవుడు) "పాపమెరుగని ఆయనకు మన కోసరము పాపముగా చేసెను". 2కొరింథీ. 5:21.

"క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీకు మాదిరి యుంచిపోయెను ఆయన పాపము చేయలేదు ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు". 1పేతురు 2:21,22.

కాబట్టి పై వచనాన్నిబట్టి కొందరు అనుకొనునట్లుగా యేసు పాపవశుడు కాక పాపముచేయుట తెలియని వాడాయెను. మొదటినుండి తన తండ్రి మనస్సునందున్న దానిని మాత్రమే స్వేచ్ఛగా అనుసరించుటకు మనస్సునిల్పెను. ఆయన ఇట్లు చెప్పెను - "నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు, నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని". యోహాను 6:38; యోహాను 5:30.

యేసునుగూర్చి మానవాళి ఎంతో తప్పుడు త్రోవపట్టినను, ఆయన మాత్రము నియమితమైన హద్దులో నిలిచియున్నాడు. కేవలము ఆయన పరిశుద్ధాత్మద్వారా జన్మించుటద్వారానే ఇట్టి నియమాన్ని గాని నీతి బలములుగాని కలిగియున్నాడు.

## పరిశుద్ధాత్మ - క్రీస్తుకు గల సంబంధము

**The Holy Spirit in Relation to Christ**

బైబిలు నందలి దేవుని ఆత్మ, పరిశుద్ధాత్మ, "పరిశుద్ధ భూతము" (Holy Ghost) అను బైబిలు పదములనుగూర్చి అనేకులకు చిక్కుకలిగించి నిజసత్యాన్ని తారుమారుచేసి, త్రిత్వ సిద్ధాంతానికి అన్వయిస్తున్నారు. తద్వారా దేవుని ఆత్మ ఒక వ్యక్తిత్వాన్ని సూచిస్తున్నట్టు కొన్ని ఉద్దేశ్యాలను చూపించి, ఆయా సంఘాల మత సిద్ధాంతాలనుబట్టి "పరిశుద్ధాత్మ" త్రిత్వములో మూడవవ్యక్తి అని సరిచేస్తున్నారు, దీనిని అసలు గ్రీకు భాషలోనున్న క్రొత్త నిబంధనలో "న్యూమా" (Pneuma) అను పదము నుండి వచ్చునది అనగా గాలి, లేక ఊపిరి అనియు అది వ్యక్తికాదని స్పష్టముగా చెప్పచున్నది. వాస్తవానికి "భూతము" అనుపదము అచ్చమైన అర్థానివ్వదు. అందుచేత ఇప్పటి తర్జుమాలలో క్రొత్త నిబంధనయందు ఈ భూతము (Ghost) అను పదములు వాడుటలేదు.

గ్రీకు భాషలో ఈ పదము దేవుని శక్తిని సూచిస్తుంది. ఈ శక్తి ప్రత్యేకమైన కార్యమును కొనసాగించుటకు లేక దేవునికొరకైన ప్రత్యేక సేవచేయుటకు ప్రతిష్ఠాపన

చేయబడిన శక్తి అని అర్థము.

ఆత్మ లేక శక్తి అనునది "యేసు క్రీస్తు" అను ఈయన బోధించిన అభిమతములోని, మొత్తానికి ఇది "అవశ్యకముగా" హెచ్చు పాత్రను కలిగియుండి ఆయన జన్మకు ఈ ఆత్మ సాధనమై" యెహోవాభయము అతనికి ఇంపైన సువాసనగా ఉండునట్లు చేసెను." యెషయా 11:3.

తదుపరి ఆయన జీవితములో బాప్తిస్మము సమయమున ఆత్మ పావురమువలె ఆయనమీదకు దిగి తన జీవితాన్ని, పనిని వృద్ధిచేసింది. ఈ శక్తి యేసు మీదకు వచ్చి తదుపరి అపొస్తలుల మీదను, అప్పటి ఆయన అనుచరుల మీదను పరిమిత పరిమాణములో ఇవ్వబడి "తన చిత్తముచొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు." 1కొరింథీ 12:11. కాని యేసు క్రీస్తు విషయములో ఈ శక్తి పరిమితము లేక సంపూర్ణముగా కాలిగియుండెను. ఇట్టి సంపూర్ణత అవశ్యకమైనది. ఆ విధముగా ఆయననుగూర్చి ఆ ఆత్మయే (వాక్కు - Logos) శరీరధారియై యేనని చెప్పబడిన యేసు, తన తండ్రి చిత్తాన్ని బోధించగల స్తోమతను కలిగించుటకు అపరిమితమైన ఆత్మ పొందినట్లు బాప్తిస్మమిచ్చు యోహాను ఈలాగు చెప్పుచున్నాడు – "ఏలయనగా దేవుడు తాను పంపిన వానికి కొలత లేకుండ ఆత్మననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును". యోహాను 3:34.

ఇట్టి ఆత్మ వరము యేసునకు అభిషేకము చేయబడెను –" దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెదననునదియే." (అపొ.కా. 10:38).

ఈ విధముగా యేసు చేసిన ఘనమైన అద్భుత సూచన క్రియలద్వారా దేవుడు నియమించిన కార్యానికి సాక్షిగా వున్నాడు. "ఎవడును చేయలేని క్రియలు నేను వారి మధ్య చేయకుండినయెడల వారికి పాపము లేకపోవును". యోహాను 15:24 అని యేసు తన సూచక క్రియలనుగూర్చి చెప్పను.

తదుపరి హెబ్రీయులకు వ్రాసిన పత్రికలలో యేసునుగూర్చి "ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును ఆయన (దేవుని) తత్వముయొక్క మూర్తి మంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు.." హెబ్రీ 1:3 అని వివరించబడింది.

ఇచ్చట "మూర్తిమంతము" అను మాటకు మూలముయొక్క సంపూర్ణ



సమపోలికలు కలిగియుండుట అని యోచనను ఒప్పింపజేస్తుంది. యేసు క్రీస్తు అట్టి విధముగా దేవుని సంపూర్ణ నీతి కార్యములతో ఆయనను పోలినవాడై మనుష్యుల మధ్య వేరుపరచబడినవాడుగా అనేక మతసంఘాలు "ఈయనే తనకుతానుగా" అదే దేవునికి (Very God) మూలమైయున్నాడు అని చెప్పుచున్నారు.

ఉదాహరణకు లోహాన్ని కరిగించి పోలికగా పోతపోసిన ముద్రను నాణెము కలిగియున్నట్లు యేసుక్రీస్తు కూడా పరలోకపు తండ్రియొక్క పోలిక సంబంధాన్ని కలిగియున్నాడు. ఆ నాణెము ఒక పోలిక లేక చిత్రముయొక్క అచ్చుమైన నమూనా, లేక ముద్రమాత్రమే. అయితే నాణెము ముద్ర రెండు ఒక వస్తువుకు సంబంధించినవని ఎవ్వరు చెప్పజాలరు లేక రెండింటికి సమానమైన విలువ లేక హోదా కలదని కూడా చెప్పలేరు. యేసు భూమి మీద వెయ్యి సంవత్సరములు పరిపాలించినప్పుడు సృష్టికి స్థితికి ఆధారమైన దేవునికి యేసు కూడ లోబడునప్పుడు విశ్వము గ్రహించునని పౌలు ముందుగా ప్రకటించెను.

"మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తములోపరచిన దేవునికి తానే లోబడును." 1కొరింథీ 15:28.

యేసు క్రీస్తు (కథొలిక్‌ల ప్రశ్నోత్తర గ్రంథమండలి (Catechism) పదముల ననుసరించి) నిజమైన మనుష్యుడు! దేవుడే వ్యక్తిగా కనబడిన వాడు కాదు. ఈ సత్యాన్ని అనేక సంఘాల సిద్ధాంతాలు అంగీకరించకపోయినను ఆయన మాత్రము దేవుని తత్వముయొక్క మూర్తిమంతమైన నరుడు. దేవుడు తన్ను నిర్ణయించినట్లు ఆయన సంపూర్ణ మానవుడు అని లేఖనము గోచరిస్తుంది.

ఇట్టి గొప్ప సత్యాన్ని మనము గ్రహించి మనకు సంబంధము కలిగించుచున్న రక్షణ సువార్త చేపట్టినట్లు మనలను దేవుని దయలోనికి నడిపించి, రానైయున్న యుగములో ఆయన మహిమతో సంపూర్ణముగా యేసు స్థాపింపనైయున్న రాజ్యములో పాలుపొందు వారమగుదుము.

* * * * *